19 అంతస్తులతో నిర్మాణంలో ఉన్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

ఏడు అంతస్తుల్లో జనరల్ వార్డులు

బేస్‌మెంట్ ఫ్లోర్ సహా 24 అంతస్తులతో హాస్పిటల్ బ్లాక్ డిజైన్

గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్‌లో ఎమర్జెన్సీ డిపార్ట్‌మెంట్, శాంపిల్ కలెక్షన్, ఎంఆర్‌ఐ, సీటీ స్కాన్, అల్ట్రాసౌండ్, ఎక్స్‌రే రూమ్స్, ఫార్మసీ

వరంగల్, అక్టోబర్ 4 (నమస్తేతెలంగాణ) : వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులు జెట్ స్పీడ్‌తో కొనసాగుతున్నాయి. హాస్పిటల్ బ్లాక్‌తో పాటు యుటిలిటీ బ్లాక్, ధర్మశాల, కిచెన్ అండ్ డైనింగ్, క్రీచ్, సెక్యూరిటీ క్యాబిన్, లాండ్రీ, ఆరు లేన్ల రహదారులు, డ్రైనేజ్, విద్యుత్, తాగునీటి సరఫరా పనులు సమాంతరంగా జరుగుతున్నాయి. యుటిలిటీ బ్లాక్, ధర్మశాల, కిచెన్ అండ్ డైనింగ్, లాండ్రీ భవనాల పనులు తుదిదశకు చేరాయి. పీపీల పద్ధతిలో ఇంజినీర్లు, కార్మికులు పనిచేస్తున్నారు. ఇప్పటికే హాస్పిటల్ బ్లాక్ 19వ అంతస్తు స్లాబ్ వేశారు. కాగా 5, 6, 8, 9, 10, 11, 12 అంతస్తుల్లో పూర్తిగా జనరల్ వార్డులను నిర్వహించేలా నిర్మిస్తున్నారు.

- సెకండ్, థర్డ్, ఫోర్త్ ఫ్లోర్లలో ఐసీయూలు, ఐసోలేషన్ గదులు, హెచ్‌డీయూలు, డెమో రూమ్స్, ఆర్‌ఐసీయూలు, ఓటీ కాంప్లెక్స్
- సెంట్రల్ లాబొరేటరీ, బ్లడ్ బ్యాంకుకు 15వ ఫ్లోర్..
- 16, 17 అంతస్తుల్లో ఫ్యాకల్టీ రూమ్స్, స్టాఫ్ ఫెసిలిటీస్
- రెసిడెంట్ డాక్టర్స్ అకామిడేషన్‌కు 18వ అంతస్తు...
- 19వ ఫ్లోర్‌లో పారామెడికల్ సైన్సెస్ ఇనిస్టిట్యూట్
- 20, 21, 22 అంతస్తుల్లో హాస్టళ్లు.. 23వ ఫ్లోర్‌లో 420 సీట్ల కెపాసిటీ లెక్చర్ హాల్
- అత్యాధునిక వసతులతో వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

వీలైనంత త్వరగా అందుబాటులోకి..

రూ.1,200 కోట్ల అంచనాతో తెలంగాణ ప్రభుత్వం వరంగల్‌లో 24 అంతస్తులతో 2,100 పడకల సామర్థ్యంతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మిస్తున్నది. సాధ్యమైనంత తొందరలో హాస్పిటల్‌ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చే లక్ష్యంతో ముందుకెళ్తున్నది. ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ఎప్పటికప్పుడు పనులపై సమీక్షలు నిర్వహిస్తున్నారు. రహదారులు, భవనాల శాఖ అధికారులకు లక్ష్య నిర్దేశం చేస్తున్నారు. అనేక ప్రత్యేకతలతో వైద్యరంగంలో రికార్డులను సృష్టించనున్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం చివరి దశకు చేరుకుంటున్నది.

అంతస్తులు.. విశేషాలు

24అంతస్తుల హాస్పిటల్ నిర్మాణం అందరిలోనూ ఆసక్తి రేపుతున్నది. కన్సల్టేషన్ రూమ్స్, ఎమర్జెన్సీ డిపార్ట్‌మెంట్, ఎక్స్‌రే రూమ్స్, సీటీ స్కాన్, ఎంఆర్ఐ, శాంపిల్ కలెక్షన్, ఫార్మసీ, అల్ట్రాసౌండ్, ఎండోస్కోపీ, డే కేర్, ఐసీయూలు, ఆర్ఐసీయూలు, ఐసోలేషన్ రూమ్స్, హెచ్‌డీయూలు, డెమో రూమ్స్, ఓటీ కాంప్లెక్స్, జనరల్ వార్డులు, బ్లడ్ బ్యాంక్, హాస్టళ్లు, లెక్చర్ హాల్, పారామెడికల్ సైన్సెస్ ఇనిస్టిట్యూట్, సెంట్రల్ లాబొరేటరీ ఫ్యాకల్టీ రూమ్స్ వంటివి ఏయే అంతస్తుల్లో ఉంటాయన్నది చర్చనీయాంశమైంది. ప్రస్తుతం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వహణపై రూపొందించిన డిజైన్ ప్రకారం ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ప్రభుత్వం ఏడు అంతస్తులను జనరల్ వార్డుల నిర్వహణ కోసం కేటాయించనుంది. హాస్పిటల్ బ్లాక్ బేస్‌మెంట్ ఫ్లోర్‌లో కన్సల్టేషన్ గదులు, హెచ్‌ఓడీ బ్లాంచెరీపీ, మైనర్ ఓటీ, న్యూక్లియర్ మెడిసిన్- వీఈఈటీ, సీటీ, గామ్మ కెమెరా, సీటీ సిములేటర్, లోడిన్ థెరపీ, సిములేషన్ ఎంఆర్ఐ, టీబీఎస్, ట్యూమర్‌బోర్డు పనిచేయడంతో పాటు సంప్, పంపు రూమ్స్ ఉంటాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లో మెయిన్ ఎంట్రన్స్ లోబీ, ఓపీడీ ఎంట్రన్స్, మెయిటింగ్, కన్సల్టేషన్ ఆర్ఎం, ఎంఆర్ఐ, సీటీ స్కాన్, ఫ్లోరోస్కోప్, ఎక్స్‌రే రూమ్స్, కలర్ డాప్లర్, అల్ట్రాసౌండ్, మమ్మోగ్రఫీ, ఫార్మసీ, శాంపిల్ కలెక్షన్, ఎమర్జెన్సీ డిపార్ట్‌మెంట్ వంటివి పనిచేస్తాయి. ఇక ఫస్ట్ ఫ్లోర్‌లో ఓపీడీ కన్సల్టేషన్ రూమ్స్, వెయిటింగ్ ఏరియాలు, అల్ట్రాసౌండ్, ఎక్స్‌రే, స్పేస్ ఫర్ డీఎస్ఏ, ఎండోస్కోపీ, డే కేర్, శాంపిల్ కలెక్షన్ ఉంటాయి. సెకండ్ ఫ్లోర్‌లో ఐసీయూలు, ఐసోలేషన్ రూమ్స్, హెచ్‌డీయూలు, డెమో రూమ్స్, మూడు, నాలుగు అంతస్తుల్లో ఐసీయూలు, ఆర్ఐసీయూలు, హెచ్‌డీయూలు, ఓటీ కాంప్లెక్స్ పనిచేస్తాయి. 5, 6 అంతస్తులతో పాటు 8, 9, 10, 11, 12 అంతస్తుల్లో పూర్తిగా జనరల్ వార్డులను నిర్వహించేలా డిజైన్ చేశారు. ఏడో అంతస్తులో సీఎస్ఎస్‌డీ, ఎంతమీ నర్సీసులు, 13వ ఫ్లోర్‌లో వార్డులు, నెమీ- ప్రైవేట్ రూమ్స్, 14వ ఫ్లోర్‌లో వీవీపీ సూట్, డీలక్స్ రూమ్స్, ప్రైవేట్ రూమ్స్ ఉంటాయి. 15వ ఫ్లోర్‌లో సెంట్రల్ లాబొరేటరీ, బ్లడ్ బ్యాంక్ పనిచేస్తాయి. 16, 17 అంతస్తుల్లో ప్రొఫెసర్స్, అసోసియేట్ ప్రొఫెసర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్, ఫ్యాకల్టీ రూమ్స్, నిబ్బంది వసతులు ఉంటాయి. 18వ ఫ్లోర్ పూర్తిగా రెసిడెంట్ డాక్టర్స్ అకామిడేషన్ కోసం కేటాయించనున్నారు. 19వ అంతస్తులో పారా మెడికల్ సైన్సెస్ ఇనిస్టిట్యూట్ పనిచేయనుంది. 20, 21, 22 అంతస్తుల్లో హాస్టల్స్ ఉంటాయి. చివరిదైన 23వ ఫ్లోర్‌లో ప్రభుత్వం 420 సీట్ల కెపాసిటీతో లెక్చర్ హాల్ ఏర్పాటు చేస్తున్నది. బేస్‌మెంట్ ఫ్లోర్‌ను కలుపుకొని 24 అంతస్తులతో హాస్పిటల్ అందుబాటులోకి త్వరలోనే రానుంది.

పాలకుర్తిలో మహిళకు బతుకమ్మ చీరె అందిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

హుస్నాబాద్‌లో బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న మంత్రి సత్యవతి, ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

ధర్మసాగర్‌లో చీరెలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాజయ్య

మురిసిన ఆడబిడ్డ..

బతుకమ్మ కానుకతో మహిళల్లో సంబురం

ఉమ్మడి జిల్లాలో పండుగలా మొదలైన చీరెలు పంపిణీ

ఆయాచోట్ల అందజేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు

వనదేవతలకు తొలిసారెను సమర్పించిన బడే నాగజ్యోతి

బతుకమ్మ చీరెల పంపిణీ పండుగలా మొదలైంది. బుధవారం ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా బతుకమ్మ కానుకగా తెలంగాణ సర్కారు పంపిన చీరెలను అందుకొని ఆడబిడ్డ మురిసిపోయింది. తీరొక్క రంగులు, డిజైన్లతో నాణ్యమైన చీరలు తయారుచేయించి పంపడంతో వాటిని తీసుకొని ఆనందం వ్యక్తంచేశారు. ముఖ్య మంత్రి కేసీఆర్ తోబుట్టువులా, మేనమామలా బతుకమ్మ పండుగకు కట్నంగా సారెను పంపడాన్ని అందుకోలేకపోతున్నారు. బీఆర్ఎస్ సర్కారు ప్రతి పండుగకు గుర్తింపునివ్వడమే గాక కానుక అందించి సంబురాన్ని రెట్టింపు చేస్తున్నదని పేర్కొన్నారు.

- నమస్తే నెట్‌వర్క్, అక్టోబర్ 4

పాలకుర్తిలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జనగామలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య చీరెలు పంపిణీ చేశారు.

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఏనుగల్లులో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ పంపిణీ చేశారు.

హనుమకొండలో 29వ డివిజన్‌లో వీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, మేయర్ గుండు సుధారాణి బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. సంగెం మండలం వంజరపల్లిలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, ధర్మసాగర్ రైతువేదికలో ధర్మసాగర్, వేలేరు మండలాల వారికి ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, కాయంపేట మండలంలోని పలు గ్రామాల్లో జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు.

జయశంకర్ భూపాలపల్లి మండలం గణపురం మండలం చెల్పూరు, రేగొండ మండలకేంద్రంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, కాటారం రైతువేదికలో జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి బతుకమ్మ చీరెలు అందజేశారు.

మహబూబాబాద్‌లోని 18వ వార్డులో మహిళలకు ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, బయ్యారం తహసీల్దార్ కార్యాలయంలో ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియానాయక్ చీరెలు పంపిణీ చేశారు.

ములుగు జిల్లాలో తొలిసారెను వనదేవతలు సమ్మక్క-సారలమ్మ గద్దెమ్మక జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి సమర్పించారు. అలాగే గోవిందరావుపేటలో మహిళలకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు.

మహబూబాబాద్‌లో చీరెలు అందిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

హనుమకొండలో చీరెలు పంపిణీ చేస్తున్న వీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, మేయర్ సుధారాణి



పర్వతగిరి : ఏనుగల్లులో చీరెలు పంపిణీ చేస్తున్న బోయినపల్లి, ఎమ్మెల్యే అరూరి రమేశ్

రేగొండలో బతుకమ్మ చీరెలు అందచేస్తున్న ఎమ్మెల్యే గండ్ర

గోవిందరావుపేటలో చీరెలు పంపిణీ చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి

జనగామలో చీరెలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి



సంగెం : వంజరపల్లిలో చీరెలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చల్లా

చెప్పుకోండి

1. కొలతలను ప్రవేశపెట్టింది ఎవరు?
2. దేశంలో అత్యధిక జాతీయ పార్కులు (9) ఉన్న రాష్ట్రం?
3. కాలేయం స్రవించే రసం పేరు ఏమిటి?

పద్యాలు

కింది పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.

Everyone

Ex : One

నానుడి

విజయం కలిగిందని విర్రవీగకు. అపజయం కలిగిందని నిరాశపడకు. విజయమే అంతం కాదు. అపజయమే తుదిమెట్టు కాదు.

- స్వామి వివేకానంద

కృషితో నాస్తి దుర్భిక్షం

సిరిమల్లిపేట గ్రామంలో సిరపయ్య అనే శ్రామికుడు ఉండేవాడు. ఆ ఊరివారి బట్టలన్నీ తానే ఉతికేవాడు. అతని కొడుకు రాములు. ఆ ఊరి బడిలోనే ఐదో తరగతి చదివేవాడు. రాములు ప్రతిరోజూ ఉదయాన్నే ఇంటింటికీ తిరిగి బట్టలు తెచ్చేవాడు. ఒకరోజు ఆ ఊరిపెద్ద.. ''ఒరేయ్ రాములు! ఇక నువ్వు చదువు మానేసి, మీ నాన్నకు సహాయం చేయరా! బట్టలుతికి బతకరా!'' అని సలహా ఇచ్చాడు. దానికి రాములు.. ''లేదు దొరా! నేను ఇంకా చదివి కలెక్టర్ అవుతా!'' అన్నాడు. అది విన్న ఊరిపెద్ద నవ్వి.. ''మరి నీ చదువుకోసం పైసలు ఎక్కడి నుంచి వస్తాయిరా!?'' అని రెట్టించి అడిగాడు. ''బట్టలు ఉతుకుతూ.. దొరికిన పని చేసుకుంటూ సదువుకుంటం దొరా!'' అని సమాధానం చెప్పాడు రాములు. ఆ పల్లెటూరి పిల్లగాడు.. పశువులు మేపాడు. బట్టలు ఉతికాడు. కష్టపడి సంపాదించిన డబ్బుతో పుస్తకాలు కొనుక్కొని బుద్ధిగా చదువుకున్నాడు. ''ఈ చదువులు మనకు వద్దురా! కులవృత్తి చేసుకోరా!'' అని తండ్రి ఒత్తిడి తెచ్చాడు. కొడుకు తన మాట వినడంలేదని ఊరిపెద్దకు ఫిర్యాదు కూడా చేశాడు. ఊరిపెద్ద రాములును పిలిపించి.. ''కాళ్లు ఇరగ్గొడతా! సదువు లేదు. గిదువు లేదు.. బట్టలు ఉతికి బతుకు!'' అని హెచ్చరించాడు. దాంతో.. ఊళ్లో ఉంటే చదువుకోవడం సాధ్యం కాదని ఇంటినుంచి పారిపోయాడు రాములు. హాస్టల్లో చేరి.. మంచి మార్కులతో పది పాసయ్యాడు. ఇంటర్మీడియట్‌లో జిల్లాలోనే మొదటి ర్యాంకు సాధించాడు. ట్యూషన్లు చెబుతూ.. ఇంజినీరింగ్ పూర్తిచేశాడు. ఆ తర్వాత అధ్యాపకులు, కలెక్టర్ చొరవతో అమెరికాలోని యూనివర్సిటీలో పీహెచ్‌డీ పూర్తి చేశాడు. అక్కడి యాజమాన్యం రాములు ప్రతిభను చూసి.. అధ్యాపకునిగా నియమించింది. మూడేళ్లకే అత్యంత ప్రతిభావంతుడైన అధ్యాపకుడిగా పురస్కారం దక్కించుకున్నాడు రాములు. శ్వేతసౌధంలో.. అమెరికా అధ్యక్షుడి చేతులమీదుగా పురస్కారం అందుకున్నాడు. అందుకే పిల్లలూ.. 'కృషితో నాస్తి దుర్భిక్షం!' అంటారు. కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదు.

- బల్ల కృష్ణవేణి

ఆ ఎవరంటే?

ఇష్టమైన పదార్థాలను కనుక్కోండి. వరుసగా పదాన్ని పూరించండి.

N C O R

ఇంగ్లిష్ ఎన్. లాస్యశ్రీ, రాయికోడ్

పిట్టర్ స్వాంత్

ఇంగ్లిష్ పదం : CORN

ఇంగ్లిష్ పదాన్ని ఇంగ్లిష్‌లోనే ఇలా విడదీయండి.

1. క్వశ్చన్, 2. క్వశ్చన్, 3. క్వశ్చన్, 4. క్వశ్చన్, 5. క్వశ్చన్, 6. క్వశ్చన్

సమాధానం

తేడాలు కనిపెట్టండి

ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు చిత్రాల్లో 6 తేడాలున్నాయి. అవేంటో గుర్తించండి.



పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం. మా చిరునామా: zindagi@ntnews.com